తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
27 మార్చి 2025
పేజీలు : 08

## వేధింపులకు గురైతే ధైర్యంగా షీ టీమ్‌కు సమాచారం ఇవ్వండి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** ఆడపిల్లలు వేధింపులకు గురి అయితే షి టీం పోలీసులకు ధైర్యంగా సమాచారం ఇవ్వాలని తగిన చర్యలు తీసుకుంటామని షీ టీం పోలీసులు బాలరాజు తెలిపారు.జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ఆదేశాల మేరకు బుధవారం నారాయ ణ పేట జిల్లా కేంద్రంలోని కాక తీయ హై స్కూల్ లో విద్యా ర్థులకు షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహి ళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడి యా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ కామెంట్స్ మొదలగు సమస్య లపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్య క్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షి టీంపోలీసులు బాలరాజు మాట్లాడుతూ మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బంది లు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం నెంబర్ 8712 670398 కి కాల్ చేసి సమ స్య ని చెప్పవచ్చు అని కంప్లైం ట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు అలాగే మాన వ అక్రమ రవాణా జరగ కుండా నివారించుటకి పని చేస్తుందన్నారు. మానవ అక్ర మ రవాణా చేసి ఆర్గాన్స్ అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం,బాల్య వివాహాలు చేపించడం.ఇలాంటివి జరగకుండా ఏ ఎచ్ టి యు పనిచేస్తుంది అని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళ లకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సం బంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందనిఅన్నారు.బాధిత మహిళలు భరోసా సెంట ర్ను సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.అలాగే అమ్మాయిలకి, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయం గా షీ టీమ్ ని సంప్రదించ వచ్చు అని షీ టీమ్ పోలీసు లు తెలిపారు.ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

### సోదరభావంతో ఉగాది,రంజాన్ జరుపుకోవాలి : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి,మార్చి26 (జనంసాక్షి):** మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి వనపర్తి పట్టణంలోని అన్ని మజీదుల్లో ముస్లీం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేశారు. ఇద్దరు కలిసి మజీదులను సందర్శించి ముస్లీంలకు రంజాన్ పండుగకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక జామియా మజీదులో జరిగిన ఇఫ్తార్ ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జామ మజీద్ నందు ముస్లిం పెద్దలతో మరియు రావులతో కలసి ప్రార్థనలు చేసి పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని, అదే విధంగా రాబోవు ఉగాది, రంజాన్ పండుగలు హిందూ ముస్లిం సోదరులు ఐక్య మత్యంతో ప్రశాంతంగా పండుగలు సోదరభావంతో జరుపుకో వాలి అన్నారు.అనంతరం ఇద్దరు నేతలు కలసి హనుమాన్ టేకిడ్ నందు చిరు వ్యాపారి దగ్గర బజ్జీలు, పునుగులు కొనుగోలు చేసి నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు పంచి కనువిందు చేశారు. ఆహ్లాదకర వాతావరణంలో ఇఫ్తార్ విందు ముగించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పట్టణ ప్రముఖులు గట్టు యాదవ్,వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్,గంధం పరంజ్యోతి, సర్దార్ ఖాన్,గులాం ఖాదర్ ఖాన్, జోహేబ్ హుస్సేన్, తాజా మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ నాగన్న యాదవ్,లక్ష్మినారాయణ, ఉంగ్లం తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,ఫజల్,స్టార్ రహీమ్,సయ్యద్ జమీల్, నందిమల్ల రమేష్,ఎం.డి.గౌస్ పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చండి

### వాల్మీకి సంఘం నూతన కమిటీ మండల అధ్యక్షులు గుజ్జల బక్కయ్య



**లింగాల మార్చ్ 26, (జనం సాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని కొత్త కుంట పల్లి గ్రామంలో వాల్మీకి మహర్షి (బోయ) సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో వాల్మీకుల సమస్యల పరిష్కారానికై ఇచ్చిన హామీలను పాలకులు విస్మరిస్తున్నారని విమర్శించారు. రామాయణం రచించిన వాల్మీకి వారసులుగా ఉన్న వాల్మీకి బోయలు అనాధిగా సమాజంలో పేదరికంలో మగ్గుతున్నారని అన్నారు. వాల్మీకీలు పూర్వం వేటతో జీవించేవారని, సామాజిక పరిణామ క్రమంలో మైదానం ప్రాంతంలోకి వచ్చిన వాల్మీకులు వేటలేక పేదవారిగా జీవిస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదరికంలో ఉన్న వాల్మీకి కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని గుర్తుచేశారు.బోయ వాల్మీకులకు కులవృత్తి లేక ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా పూర్తిగా వెనుకబడి ఉన్నారన్నారని తెలిపారు. కర్నాటక, తమిళనాడుతో పాటు గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా వంటి రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా వాల్మీకి బోయలు ఎస్టి,ఎస్టీలుగా ఉన్నారని కేవలం ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల్లో మాత్రం బిసి-ఎ జాబితాలో ఉన్నారన్నారు. దాంతో వాల్మీకులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన ఉద్యోగ, సంక్షేమ పథకాలను కోల్పోతున్నారన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోయ వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చాలని కోరుతూ అసెంబ్లీ లో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపారని గుర్తు చేశారు. చెల్లప్ప కమిటీ ఆమోదిస్తూ బోయవాల్మీకుల సమస్యలను పరిష్కరిస్తూ ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. వాల్మీకి సంఘ మండల కమిటీ అధ్యక్షులు గుజ్జుల బక్కయ్య ఉపాధ్యక్షులుగా రాముడు, పరధాన కార్యదర్శి శంకర్, కార్యదర్శిగా మల్లేష్ , కోశాధికారిగా చంద్రయ్య, ప్రధాన కోశాధికారిగా కృష్ణ, ప్రధాన కార్యదర్శి శంకర్, స్వామి, సలహాదారులుగా శ్రీశైలం శ్రీను వెంకటేష్ వెంకటేష్ మహేష్ మల్లేష్ రవీందర్ లను ఏకగ్రీవంగా ఎనుకున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో కృషి చేసి నారాయణ పేటను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టరు సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నా రు.గత జనవరి 7 న జరిగిన రోడ్ సేఫ్టీ మీటింగ్ లో చర్చిం చిన అంశాలు, చేపట్టిన పను ల గురించి శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారిం చేందుకు అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలన్నారు. శాఖల వారీగా యాక్షన్ ప్లాన్ తో సమావేశానికి రావాలని అధికారులకు సూచించారు.సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడు తూ పోలీసు శాఖపరంగా రోడ్డు భద్రత పై జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో గుర్తిం చిన బ్లాక్ పాయింట్లలో మాగ నూరు మండలం గుడే బల్లూ రు, మక్తల్ పట్టణం, మరికల్ మండలంలో పెద్ద చింత కుంట వద్ద భారీ కెడ్స్, ఏర్పా టు చేసినట్లు తెలిపారు. కోస్గి మండలంలోని నాచారం వద్ద ఇంకా రహదారి పనులు జరు గుతున్నాయని చెప్పారు. అలాగే ప్రధాన రహదారుల పక్కనే ఉన్న పాఠశాలలు, కళాశాలల వద్ద కూడా బారీ కేడ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఇంకా అలాంటి పాఠశాలలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే అక్కడ కూడా బారీ కేడ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అయితే జిల్లాలో 2021 నుంచి 2025 వరకు మొత్తం 688 రోడ్డు ప్రమాదాలు జరి గితే వాటిలో 404 మంది మృతి చెందారని, మిగతా వారికి గాయాలు అయ్యాయ ని ఎస్పీ వెల్లడించారు. ఆయా ప్రమాదాలు ఎక్కువగా డ్రైవ ర్లు మద్యం తాగి నడపటం వల్ల, డ్రైవర్ల అజాగ్రత్త వల్లె జరిగాయని, ఆ ప్రమాదాలు ఎక్కువగా సాయంత్రం నుం చి రాత్రి వేళ అది కూడా జాతీ య రహదారులపైనే జరిగా యని ఆయన తెలిపారు. జాతీయ రహదారి ఏ ఈ ఈ శాలిని మాట్లాడుతూ.. మక్తల్ పరిధి లో ని బ్లాక్ స్పాట్స్ బొందల కుంట, దండు, నల్ల జానమ్మ, మక్తల్ - నారాయణ పేట క్రాస్ రోడ్ వద్ద సైన్ బోర్డులు, రబ్బ ల్ స్ట్రిప్స్ ను ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. మక్తల్ సీ ఐ రామ్ లాల్ మాట్లాడుతూ చందాపూర్, కృష్ణ వరకు సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ధన్వాడ - కొండాపూర్ మార్గ మధ్యలో నూ సైన్ బోర్డ్ లు మరికల్ సీ ఐ కోరారు.అప్రోచ్ రోడ్ల ను కూడా కవర్ చేయాలని డిఎ స్పి నల్లపు లింగయ్య సూచిం చారు. గత సమావేశంలో నిర్ణయించినట్లు మక్తల్ లో ఆర్టీసీ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారినీ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి తెలి పారు. అయితే రోడ్ సేఫ్టీ మీటింగ్ లో చర్చించిన అంశా లను నమోదు చేసుకుని శాఖ ల వారీగా అధికారులు చేయాల్సిన, చేస్తామన్న పనులను వారికి మధ్యలో గుర్తు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి డి ఈ రాములు కు సూచించారు ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ కలెక్టర్ బేన్ షాలొమ్,ఆర్డీవో మేఘా గాంధీ, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, పీ ఆర్ ఈ ఈ హిర్యా నాయక్, డి ఎస్ పి వో సుధాకర్ రెడ్డి, సీ ఐ లు శివ శంకర్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు గ్రామాల ప్రజల బాధలు తీరేనా..?

## అసెంబ్లీ సమావేశాల్లో సమస్యను ప్రస్తావించిన ఎమ్మెల్యే



**చేర్యాల (జనంసాక్షి) మార్చి 26 :** చేర్యాల మండలంలోని నాలుగు గ్రామాలు నాగపూరి, పెదరాజుపేట, శభాష్ గూడెం, వేచరేణి గ్రామ ప్రజలు జిల్లాలా పునర్విభజన తరువాత, కొమురవెల్లి మండలం కొత్తగా ఏర్పాటుకు గ్రామాల ఆవశ్యకత ఏర్పడడంతో ఈ నాలుగు గ్రామాలను చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధి నుండి కొమురవెల్లి పోలీస్ స్టేషన్ కు మార్చడంతో చేర్యాల పోలీస్ స్టేషన్ కి కూత వేటు దూరంలో ఉన్న గ్రామాలు దూరంలో ఉన్న కొమురవెల్లి పోలీస్ స్టేషన్ కి అవసర నిమిత్తం వెళ్లాలి అంటే ఈ నాలుగు గ్రామాలు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా విషయాన్ని ఎమ్మెల్యే పల్లా దృష్టికి తీసుకుపోవడంతో ఈ నాలుగు గ్రామాలను చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోకి బదిలీ చేయాలని బుధవారం అసెంబ్లీలో మాట్లాడటంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# నేటి నర్సాపూర్ కార్యక్రమానికీ పార్టీ శ్రేణులు తరలిరండి

## కాంగ్రెస్ నేత నవీన్ గుప్తా



**శివ్వంపేట మార్చి 26 జనంసాక్షి :** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్, అనతి కాలంలోనే నియోజకవర్గ ప్రజల హృదయాలను చూరగొన్న జనహృదయనేత ఆవుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు ఈనెల 27న నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణ గార్డెన్ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కార్యక్రమం యొక్క వివరాలను వెల్లడించారు. శివంపేట నుండి బైక్ ర్యాలీ ఉన్నందున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉదయం 9 గంటల వరకు వారి వారి బైకులను తీసుకొని శివంపేట రావలసిందిగా ఆయన కోరారు. అలాగే గుమ్మడిదల టోల్ ప్లాజా నుంచి కార్లర్యాలీతో రాజిరెడ్డినీ నర్సాపూర్ కు తీసుకరావడం జరుగుతుందన్నారు. ఆతర్వాత నర్సాపూర్ లోని మల్లన్న గుడి నుండి సాయికృష్ణ గార్డెన్ వరకు భారీ ర్యాలీలో మేళతాళాలు, బ్యాండ్ మేళాలు, డప్పు చప్పుళ్ళు, తారాజువ్వలు, పటాకుల శబ్దాల మధ్యన సాయి కృష్ణ గార్డెన్ కు తీసుకురానున్నట్లు నవీన్ గుప్తా తెలియజేశారు. కాబట్టి మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా ఆయన శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

# మహిళ రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 26 (జనంసాక్షి) :** జిల్లాలోని కొల్చారం మండలానికి వివిధ కేటగిరీలకు చెందిన రైతులకు 11 వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై కేటాయించడం జరిగిందని కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. బ్యాటరీ మాన్యువల్ స్ప్రేయర్ జనరల్ / ఓ బి సి లకు 2, ఎస్సీలకు 1, పవర్ స్ప్రేయర్ జనరల్/ ఓబీసీలకు 3, ఎస్సీ /ఎస్టీ లకు 1, రోటవేటర్ జనరల్/ ఓబీసీలకు 1, డిస్క్ హీరో జనరల్/ ఓబీసీ 1, ఎస్సీలకు 1, స్ట్రా బాలర్స్ జనరల్ 1 కేటాయించినట్లు తెలిపారు. వీటిని మహిళా రైతులకు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. జనరల్ /ఓబీసీలకు 40 శాతం సబ్సిడీ, ఎస్ సి /ఎస్ టి లకు 50 శాతం సబ్సిడీ పై ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు వ్యవసాయ పనిముట్లు కావలసినవారు మార్చి 29వ తేదీలోగా సంబంధిత క్లస్టర్ల ఏఈవోలు గాని, మండల వ్యవసాయ అధికారిని కానీ సంప్రదించాలని తెలిపారు. అలాగే ఎనగండ్ల గ్రామంలో వరి పంటను మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, ఏఈఓ అంబికతో కలిసి పరిశీలించారు.



# కొమ్మూరి సహకారంతో కాశ గుడిసెలలో సీసీ రోడ్ల ప్రారంభం

**చేర్యాల (జనంసాక్షి) మార్చి 26 :** చేర్యాల మండలంలోని కాశ గుడిసెల గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.5 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను బుధవారం గ్రామ తాజా, మాజీ సర్పంచ్ షేక్ సమీర్ తో కలసి పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మురవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షరీఫ్, మాజీ ఉపసర్పంచ్ చాంద్ బీ, నాయకులు షేక్ హుస్సేన్, సుభాన్, ఇమామ్, దావూద్, షరీఫ్, మహబూబ్, మదర్, హజ్రత్ తదితరులు పాల్గొన్నారు.

### కమ్యూనిటీ వర్గాల ప్రతినిధులకు న్యాయ అవగాహ సదస్సు

**సంగారెడ్డి మార్చి 26 (జనంసాక్షి) :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం వివిధ కమ్యూనిటీ ప్రతినిధులకు న్యాయ అవగాహన నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సమస్త కార్యదర్శి బి. రమేష్ తెలిపారు. ఈనెల 29 శనివారం ఉదయం 11 గంటలకి న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డి లో సదస్సు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ సదస్సుకి హాజరుకావాలని సూచించారు.

# న్యాల్‌కల్‌లో రూ:10 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**న్యాల్‌కల్, మార్చి 26, (జనం సాక్షి) :** దాదాపు నాలుగున్నర వేల జనాభా, 3000 పై చిలుకు ఓటర్లు,15 వార్డులు ఉన్న మండల కేంద్రమైన న్యాల్ కల్ లోని పలు కాలనీలో పూర్తిస్థాయిలో సిసి రోడ్ల నిర్మాణాలు లేకపోవడం, దశాబ్దాల క్రితం నిర్మించిన సీసీ రోడ్లు చిద్రమవడంతో కాలనీవాసులు, వాహన చోదకులు తరచుగా రాకపోకలకు ఇబ్బందులు పడేవారు. సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ రాజ్ అధికారులు దృష్టి సారించారు. తాజాగా బుధవారం గ్రామంలోని మూడు, నాలుగు వార్డుల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరానిగాను జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ:10 లక్షలతో పనులను చేపట్టనున్నారు.

పాతిక రోజుల క్రితం జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ:5 లక్షలు, నియోజకవర్గపు అభివృద్ధి నిధులు రూ:4 లక్షలతో గ్రామంలో దాదాపు 200 మీటర్ల మీర సిసి రోడ్డు పనులు చేపట్టారు. తాజాగా బుధవారం మరో 200 మీటర్ల మీద సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఎట్ట కేలకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడంతో ఆయా కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, మాజీ సర్పంచ్ గిరీష్ రావు జోషి, అడివప్ప, సంగయ్య సేట్, బక్కారెడ్డి, నర్సింలు, శ్రీనివాస్, సురేష్, మల్లేష్, సురేష్, విశ్వనాథ్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన నాయిని వెంకట్ గౌడ్



**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 26 (జనం సాక్షి ):** జిల్లాలోని కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల వడ్డర కాలని వాసి నిరుపేద కుటుంబానికి చెందిన ముద్దంగుల శేకులు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందడం జరిగింది. మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) గారు అంత్యక్రియలకు మృతుని కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు, కొమ్ముల రాజాగౌడ్ గారు 2500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమ్ముల యాదగౌడ్, సాయిని సిద్ధిరాములు, పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, చింతకుంట ఏగొండ, నాగరాజు గౌడ్, నర్సింలు తదితరులు ఉన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు

## అదనపు కలెక్టర్ మాధురి



**సంగారెడ్డి ప్రతినిధి 26( జనం సాక్షి) :** మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ మాధురి తెలిపారు. బుధవారం కలెక్టరేటలోని సమావేశం మందిరంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి, మహాత్మా జ్యోతిబా పూలె మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ , షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ , వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వాములను చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. మహనీయుల జీవన మార్గం, త్యాగాలను నేటి తరం తెలుసుకునేలా ప్రజలు, విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆమె సూచించారు. వివిధ సంఘాల సంఘాల ప్రతినిధులు సమావేశంలో తమ సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సమావేశంలోడి డి సాంఘీక సంక్షేమశాఖ అధికారి ,అఖిలేష్ రెడ్డి ,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్ , ఈడిఎస్‌సి కార్పోరేషన్ రామాచారి, ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంఘాల నాయకులు, వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.



## ఆశయ సాధన కోసం 11 రోజులపాటు దీక్ష



**చిన్నశంకరంపేట, మార్చ్ 26(జనం సాక్షి) :** సంత సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తాండ గ్రామంలో బంజారా యువకులు సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం 11 రోజులపాటు దీక్ష చేపట్టారు నిష్ఠలతో 11 రోజులు దీక్ష చేపట్టనున్నట్లు వార్తలు తెలిపారు. బంజారా లు కాశీగా పిలవబడే పౌర ఫుడ్ లో దీక్ష విరమించనున్నట్లు గురు స్వాములు తెలిపారు.

## రేపు పిఎసిఎస్ సొసైటీ సర్వసభ సమావేశం



**చిలప్ చేడ్ (జనంసాక్షి) :** మండల పరిధిలోని సోమ్మకపేట పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సర్వసభ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని చైర్మన్ ధర్మారెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమక్కపేట సొసైటీ పరిధిలో జరిగే ఇట్టి సర్వసభ సమావేశానికి మండలంలోని సొసైటీ పరిధిలో గల అన్ని గ్రామాల రైతులు అలాగే ప్రజలు ప్రతి ఒక్కరూ ఇట్టి సర్వసభ సమావేశానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు

## ఉద్యోగులు సమయపాలన పాటించాలి

### సిద్దిపేట జిల్లా సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి



**హుస్నాబాద్, మార్చి 26 (జనంసాక్షి)** గ్రంథాల యంలో పనిచేసే ఉద్యోగులు సమయ పాలన పాటించాలని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి అన్నారు. ఈ మేరకు బుధవారం సిద్దిపేట గ్రంథాలయంలో లింగమూర్తి అధ్యక్షతన ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. బదిలీపై వెళున్న సెక్రెటరీ సుదీర్ ను, నూతన బాధ్యతలు చేపట్టిన సెక్రటరీ వసుందర ను శాలువాతో సత్కరించి బాధ్యతలు అప్పగించారు. సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయంలో ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ సక్రమంగా పాఠకులకు అనుకూలంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రరీ రవీందర్, మరియు జిల్లాలోని గ్రంథపాలకులు వివిధ ఉద్యోగులు మరియు పాఠకులు పాల్గొన్నారు.

# శ్రీ గురుపీఠం నిర్మాణంలో భాగాస్వాములు కావాలి

### గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్

**శివ్వంపేట మార్చి 26 జనంసాక్షి :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం, గూడూరు గ్రామంలో బ్రహ్మ భూమిపై నాటిన అధి వృక్షాలు అని పిలువబడే పంచవటి చెట్లతో శ్రీ దత్తాత్రేయ పంచాయతానం అలాగే షిరిడిసాయి దేవత మూర్తుల ఆలయాల నిర్మాణాన్ని చేపడుతున్నామనీ శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ జిన్నారం పెద్దగొని శివ కుమార్ గౌడ్ వెల్లడించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ ఆలయాల నిర్మాణాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఇప్పటి వరకు ఆలయాల నిర్మాణం 80 శాతం మేరకు పూర్తయినదని ఆయన చెప్పారు. ఈ ఆలయాల నిర్మాణంతో గురువు యొక్క ప్రాధాన్యత, ప్రార్థన, ఆధ్యాత్మిక వృద్ధి, సమాజ సమావేశాలకు పవిత్ర స్థలాలుగా ఈవి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. అలాగే భక్తులందరిలో శాంతి, భక్తిని పెంపొందిస్తాయని, ఈ గురుదేవుల ఆరాదనవల్ల సర్వఅరిష్టాలు తొలిగి, సర్వశుభాలు కలుగుతాయని శివకుమార్ గౌడ్ చెప్పారు. ఈ దైవిక ప్రాజెక్టును ఫలవంతం చేయడానికి, భక్తులు, ఉదారవాద దాతల యొక్క సహాయ సహకారాలను కోరడం జరుగుతుందన్నారు. దాతలు ముందుకు వచ్చి ఎవరికి తోచినంత వారు విరాళాలు ఈ ఆలయాలను ఇచ్చి, దేవాలయాల నిర్మాణాలలో భాగాస్వాములు కావాలని ఆయన కోరారు. భక్తులు తమ ప్రార్థనలు చేయడానికి, ఆశీర్వాదాలు పొందడానికి ప్రశాంతమైన జీవణం ఉండేలా మీ పేరున, మీ గోత్ర నామాలతో నిత్య ఆరాదన చేయడానికి, విగ్రహ ప్రతిష్ట సమయంలో మీ పేరు ప్రకటించుటకు గాను, మీ సామర్థ్యం మేరకు విరాళాలు అందించాలని, ఈ గొప్ప సత్కార్యం లో భాగం పంచుకోవాలని, భక్తులను, దాతలను అభ్యర్థించడం



జరుగుతుందన్నారు. ఆ దత్తాత్రేయుడు అలాగే షిరిడి సాయిబాబాల దేవతామూర్తుల యొక్క ఆశీర్వావాదంతో మీరు, మీ కుటుంబం ఉన్నతిలోకి రావడం జరుగుతుందన్నారు. యూపీఐ బ్యాంక్ వివరాలు ఖాతా పేరు: శ్రీ గురుఫిఠం, బ్యాంక్ పేరు: ఇండియన్ బ్యాంక్, ఖాతా నం: 7641774226, ఐ,ఎఫ్,ఎస్, సీ : ఐడిఐబీ 000 ఎస్ 063, అలాగే దాతలు వారి విరాళం, ఇచ్చిన తర్వాత దయచేసి స్క్రీన్‌షాట్‌ను షేర్ చేయగలరని జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ శ్రీ గురు పీఠం, చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోరారు. ఇంకా సమాచారం కొరకు 98490 39272 9100939272 నంబర్లను సంప్రదించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.



## అఖండ హరినామా సప్తలో బసవలింగ్ అవధుత మహారాజ్

**నాగల్గిద్ద మార్చ్ 26 (జనం సాక్షి) :** నారాయణఖేడ్ మండలం చాప్తా కే గ్రామంలో గత ఏడో రోజులు గా కొనసాగుతున్న అఖండ హరినామా సప్త కార్యక్రమంలో బుధవారం మల్లన్న గుట్ట బసవలింగ అవధూత మహారాజ్ కేదార్ నాథ్ ఆలయ ప్రధానపూజారి శివలింగ్ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్ప మాట్లాడుతూ తల్లి తండ్రిల సేవ చేయండి ఈ మాటలో అర్థమైయున్న సందేశం చాలా లోతైనదన్నారు. మన భారతీయ సంస్కృతిలో తల్లిదండ్రులను దేవతలతో సమానంగా చూడడం ఆనవాయితీ అని అన్నారు. "మాతృ దేవో భవ పితృ దేవో భవ" అనే వాక్యం దీనిని మరింత గాఢంగా తెలియజేస్తుందని, తల్లిదండ్రులను గౌరవించడం, వారికోసం సమయం కేటాయించడం, అవసరాల్లో తోడుగా ఉండడం ఇవన్నీ మన జీవితాన్ని దాన్యంగా మారుస్తాయని అన్నారు. అఖండ హరినామ సప్త (సప్తాహం) అనేది ఏడు రోజుల పాటు నిరంతరంగా హరినామ సంకీర్తనం నిర్వహించే పవిత్ర కార్యక్రమం ఇది ఆధ్యాత్మిక శాంతి మరియు సమాజ సుభిక్షత కోసం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాల్గొన్నారు.



## సీపీఐ ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం

### చాడ సమక్షంలో సీపీఐలో పలువురి చేరిక

**చేర్యాల (జనంసాక్షి) మార్చి 26 :** ప్రజా సమస్యల పరిష్కారం సిపిఐ ద్వారనే సాధ్యమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభాపక్ష నేత చాడ వెంకటరెడ్డి అన్నారు. సిపిఐ వంద వసంతాల వార్షికోత్సవ సభ సందర్భంగా షాదీఖాన ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన సభలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ నిర్వహిస్తున్న పోరాటాలకు సిద్ధాంతాలకు ఆకర్షితులై చేర్యాల ప్రాంతానికి చెందిన చెందిన అరిగె కావ్య, గూడెపు సంతోష, చుంచు అశోక్, బాబు, మల్లేష్, రాజు, శ్రీకాంత్, ప్రసాద్ 10 మంది సిపిఐలో చేరగా వారికి చాడ వెంకటరెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారి వెంట సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ ఉన్నారు.

# ఏప్రిల్ 4 నుండి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

### 6న కల్యాణోత్సవం

**తూప్రాన్ మార్చి 26 (జనంసాక్షి) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు వచ్చే నెల ఏప్రిల్ 4 తేదీ నుండి 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్ బజారు రవీందర్ తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తాజా మాజీ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ వేద బ్రాహ్మణులు సలాక ఆత్రేయ శర్మ పుర ప్రముఖుల కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్ణయించారు. బుధవారం రోజు రామాలయం వద్ద జరిగిన పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. తూప్రాన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాస్ గుప్తా సభ లో ప్రకటించారు. ఏప్రిల్ 4న శుక్రవారం రోజు ఉదయం విశ్వక్సేన పూజ పుణ్యవచనం అంకురార్పణ ,5 తేదీన ధ్వజారోహణం,6 తేదీ ఆదివారం రోజు ఉదయం 11 గంటలకు సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం అనంతరం వచ్చిన భక్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం సాయంత్రం ఏడు గంటలకు అశ్వవాహన సేవ,7 తేదీన సాయంత్రం ఏడు గంటలకు శేష వాహన సేవ, 8వ తేదీన హనుమంత సేవ ,9న ఉదయం గరుడ సేవ, గోపాల కాలువలు, సాయంత్రం గజవాహన సేవ, 10వ తేదీన హంస వాహన సేవ, 11న సాయంత్రం



చంద్రప్రభ వాహన సేవ, 12వ తేదీన సాయంత్రం పొన్న వాహన సేవ, 13వ తేదీ ఉదయం రథోత్సవం ,చక్రస్నానం మొదలగు కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పుర ప్రముఖులు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీచేసిన సిఐ జాన్ రెడ్డి




**చిలప్‌చేడ్ (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి తనిఖీ చేశారు సాధారణ తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులు రిజిస్టర్లు అన్నింటిని పూర్తిగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో మైంటైన్ చేస్తున్న అన్ని రికార్డుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. సమాజంలోని వ్యక్తులంతా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నర్సింలు తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

### మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి

**మక్తల్, మార్చి 26 (జనంసాక్షి) :** కృష్ణానది పరివాహక ప్రాంతమైన మక్తల్ నియోజకవర్గంలో రబీ సీజన్ కు సంబంధించిన వరి పంట కోతలు ఇప్పటికే విరివిగా కొనసాగుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు రైతుల నుండి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి డిమాండ్ చేశారు. ప్రస్తుత రబీ సీజన్లో మక్తల్ నియోజకవర్గం లోని మక్తల్, కృష్ణ, మాగనూరు, నర్వ, అమరచింత, ఆత్మకూరు మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేయడం జరిగిందన్నారు. వరి



కోతలు ప్రారంభమైనప్పటికీ ధాన్యం కొనేవారు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు వరి ధాన్యం కొనుగోలుకు బోనస్ అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత వానకాలం సీజన్లో పంట కొనుగోలు చేసినప్పటికీ ఇప్పటివరకు రైతులకు బోనస్ డబ్బులు అందజేయలేదని అన్నారు. తక్షణమే బోనస్ కు సంబంధించిన నగదును రైతుల ఖాతాల్లో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## శని అమావాస్యకు సైదాపూర్‌లో శనీశ్వరుని ఆలయం ముస్తాబు



**కొండాపూర్ మార్చి 26 (జనం సాక్షి) :** శనివారం అమావాస్య ఒకేరోజు వస్తుండడంతో శని అమావాస్యకు కొండాపూర్ మండలంలోని సైదాపూర్ గ్రామంలో గల శనీశ్వర దేవాలయం ముస్తాబు చేశామని ఆలయ పూజారి అశోక్ పంతులు, ఆలయ నిర్వాకుడు దర్శన్ యాదవ్, బోయిని లక్ష్మణులు తెలిపారు. పాల్గుణ శనివారం అమావాస్య ఒకే రోజు వస్తుండడం ఎంతో అద్భుతమని శని అమావాస్య రోజు శని దేవునికి నువ్వుల నూనెతో అభిషేకం, తైలాభిషేకం ప్రత్యేక పూజలు చేస్తే శని తొలగిపోతుందని ఆలయ ప్రధాన అర్చకుడు అశోక్ పంతులు తెలిపారు. శని అమావాస్యకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శని దేవుని పూజల్లో పాల్గొనాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన వొడితల సతీష్ కుమార్



**హుస్నాబాద్, మార్చి26 (జనంసాక్షి)** బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఫాంహౌజ్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఏప్రిల్ 27న, బీ ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు (రజతోత్సవ) వేడుకలను విజయవంతం చెయాలనే అంశాలపై చర్చించి నట్లు సతీష్ కుమార్ పేర్కొన్నారు.

## వ్యవసాయ పరికరాల రాయితి దరఖాస్తుకు
# ఈ నెల 28 చివరి తేదీ

### ఏవో లావణ్య



**శివ్వంపేట మార్చి 26 జనంసాక్షి :** తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ రాయితీ పై వ్యవసాయ పరికరాలను అందించడానికి ధరఖాస్తు ప్రక్రియ ప్రారంభం అయిందని మండల వ్యవసాయ అధికారి లావణ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. అర్హులు 1) పట్టా పాస్ పుస్తకం కలిగిన ఎస్సి, ఎస్టీ, జనరల్ మహిళలు మాత్రమె అర్హులు, 2) ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం రాయతి, జనరల్ రైతులకు 40 శాతం రాయతి అందించబడుతుందన్నారు. 3) ఒక లక్ష రూపాయల లోపు లబ్ది పొందు రైతులు కనిసం 1 ఎకరం లోపు వరకు భూమి కలిగి ఉండాలన్నారు. 4) ఒక లక్ష కన్నా ఎక్కువ లబ్ది పొందు రైతులు ఖచ్చితంగా 1 ఎకరం భూమి కలిగి ఉండాలని చెప్పారు. (యంత్రపరికరాల వివరాలు) బ్యాటరీ స్ప్రేయర్ జనరల్ 2, ఎస్సీ 1, పవర్ స్ప్రేయరు జనరల్ 3, ఎస్సీ 1, రోటవేటర్ జనరల్, సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్ జనరల్ 1, డిస్క్ హ్యారో జనరల్ 1, ఎస్సీ1 (ఎంపిక విధానం) ధరఖాస్తుదారులు వారు ధరఖాస్తు చేసుకున్న అనంతరం మండల స్థాయిలో నియమించిన కమిటీ సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఈ కమిటీ కి కన్వీనర్ గా మండల వ్యవసాయాధికారి, సభ్యులుగా తహసీల్దారు, ఎంపిడిఓ లు వ్యవహరిస్తారన్నారు. (దరఖాస్తుకు కావలసిన ప్రతులు) ధరఖాస్తు ఫారం, పట్టాదారు పాసుపుస్తకం,ఆధార్ కార్డు, ట్రాక్టర్ కు సంబంధించిన పరికరాలకు ఆర్సీ జిరాక్స్, అలాగే ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో, నేలసారంకు సంబంధించిన సాయిల్ హెల్త్ కార్డు తప్పనిసరి అలాగే బ్యాంక్ పాసు పుస్తకం ఈ నెల 28 తేదీలోపు దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే లబ్ధి పొందగలరని మండల వ్యవసాయ అధికారి లావణ్య వివరించారు.

## ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు నవోదయకు ఎంపిక





**నిజాంపేట్ మార్చి 26 (జనం సాక్షి) :** నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ పాఠశాలకు చెందిన మధు శ్రీ, రామ్ రెడ్డి పేట్ ప్రాథమిక పాఠశాలకు చెందిన పొల మనోజ్‌లు జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన పరీక్ష ఫలితాలో నవోదయ సీటు రావడంతో ఒకే గ్రామానికి చెందిన ఇద్దరికీ సీటు రావడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

## దివ్యాంగులు బస్సు పాస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేషయ్య

**రేగోడు (జనంసాక్షి) :** దివ్యాంగులు బస్సు పాస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని నారాయణ ఖేడ్ డిపో మేనేజర్ మల్లేశయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బస్సు పాస్ మేళా నిర్వహించడం జరుగుతుందని వికలాంగులు దివ్యాంగుల బస్సు పాసులు తీసుకునే పరిస్థితుల్లో లేకపోయినా ఆర్టీసీ వాళ్లు ఇంటికి వచ్చి ఇస్తామని చెప్పారు. డిఎంతో పాటు కండక్టర్ శేఖర్, మాణిక్యం పాల్గొన్నారు

## బెట్టింగ్‌లకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు




### ఎస్సై నర్సింలు

**చిలప్‌చేడ్ (జనంసాక్షి) :** ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లపై యాప్స్ ల ద్వారా ఎవరైనా బెట్టింగ్ లకు, అసాంఘిక కార్యకలాపాలకు, పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని చిలప్ చేడ్ ఎస్సై నర్సింలు హెచ్చరించారు. బుధవారం నాడు మండల ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో బెట్టింగ్ యాప్స్ తో, ఆన్లైన్ బెట్టింగులు పెట్టి లక్షల్లో డబ్బులు పోగొట్టు కొని అప్పుల పాలైన యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తూనే ఉన్నామన్నారు. అలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ప్రధానంగా తమ పిల్లలు ఏమి చేస్తున్నారో విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించాల్సిన పూర్తి బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. బెట్టింగ్ వ్యవహారంలో యువకులు ఎక్కువగా పాల్గొంటున్నారని తెలియజేశారు. అవసరాలకు మించి వారికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. సరదాగా మొదలైన బెట్టింగ్ వ్యసనంగా మారుతుందని అన్నారు. మండలంలో ఎక్కడైనా ఎవరైనా బెట్టింగ్లకు పాల్పడితే 100కు డయల్ చేయాలని లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మొబైల్ ఫోన్లో బెట్టింగ్ యాప్ ఉన్న,ఎలాంటి బెట్టింగ్ చర్యలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో బెట్టింగ్లకు పాల్పడే వారి సమాచారాన్ని అందించాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై నర్సింలు అన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

**మఖ్తల్, మార్చి 26 (జనంసాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు టౌన్ అధ్యక్షులు ఏ.రవి కుమార్ ఆధ్వర్యంలో మక్తల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మక్తల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని హస్తగతం చేసుకోవాలని సూచించారు. అందుకు తగినట్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, శ్రేణులు ఇప్పటినుంచి సంసిద్ధం కావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనట్టుగా అన్ని వర్గాల వారికి సంక్షేమ






ఫలాలు అందేందుకు చర్యలు చేపడుతుందని తెలిపారు. గత పదేళ్ళలో కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదని ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందాయని తెలిపారు. ప్రతి బూత్ లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించి పార్టీ బలోపేతం దిశగా కృషి చేసి, రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా సమిష్టి కృషి చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టా సురేష్ కుమార్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, బి.చంద్రకాంత్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో నిరుద్యోగుల రాజీవ్ యువ వికాసం సందడి



**గద్వాల్ రూరల్ మార్చి 26 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిరుద్యోగుల రాజీవ్ యువ వికాసం సందడి మొదలైంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం కార్యక్రమం ద్వారా వివిధ యూనిట్లకు నిరుద్యోగులు రుణ సహాయానికి దరఖాస్తులు చేసుకుంటున్నారు.గద్వాల పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న నిరుద్యోగులు రాజీవ్ వికాసం పథకానికి అవసరమైన కుల,ఆదాయం సర్టిఫికెట్ల కొరకు తహసిల్దార్ కార్యాలయం బాట పట్టారు.దీంతో గద్వాల తహసిల్దార్ కార్యాలయం నిరుద్యోగులతో సందడిగా నెలకొంది.రెవెన్యూ అధికారితోపాటు సిబ్బందికి పని భారం పెరిగింది.దీంతో జిరాక్స్ సెంటర్లకు, మీసేవ కేంద్రాలకు రద్దీ పెరిగింది.ఈ సంధ్భంగా డిటీ అజీత్ కుమార్ మాట్లాడుతు ఇన్కమ్,క్యాస్ట్ తదితర సర్టిఫికెట్ల కొరకు అనేకమంది నిరుద్యోగులు తహసిల్దార్ కార్యాలయంకు వస్తున్నారు.వారికీ సర్టిఫికెట్లను త్వరగా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

## సింగిల్ విండో చైర్మన్ గౌడ్‌కు పరామర్శ



**వీపనగండ్ల, మార్చి 27 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామం సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్ భార్య రాధమ్మ కొద్ది రోజుల క్రితం చనిపోవడం విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగడాల శ్రీనివాస్, మాజీ జెడ్.పి.టి.సి మాధురి కిరణ్ గౌడ్ బుధవారం రామన్ గౌడ్ ను కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా రామన్ గౌడ్ కు మనోధైర్యం చెప్పారు.

## ఇసుక ఫిల్టర్ స్థావరం ధ్వంసం



**రేవల్లి, మార్చి 25 జనంసాక్షి :** రేవల్లి మండలం నాగపూర్ గ్రామంలోని ఓ వ్యక్తికి చెందిన ఇసుక ఫిల్టర్ స్థావరాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు రేవల్లి మండల ఎస్సై ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో రేవల్లి ఆర్ఐ శంకరయ్య పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ నారాయణపేట కోర్టు డిఫెన్స్ కౌన్సిల్ కాలప్ప అన్నారు.అప్పుడే న్యాయం అందుతుందని అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో బుధ వారం క్యాతంపల్లి మరియు బాపనపల్లి గ్రామలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వ హించడం జరిగింది. ఈ విజ్ఞా న సదస్సును లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మీపతి గౌడ్ రైతు చట్టాలు, సమాజం లోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి చట్టపరమైన హక్కులను నిర్వహించడానికి 1987 చట్టపరమైన సేవల అధికార చట్టం ప్రకారం జాతీయ న్యాయ సేవల అథారిటీ ఏర్పాటు చేయబడింది అని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వ హించారు.ఈ కార్యక్ర మంలో డిఫెన్స్ కౌన్సిల్ సీనియర్ అడ్వకేట్ కలప్ప మాట్లాడు తూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు తెలిపారు ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజ లందరు సమానమే ఉన్నవా ళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైత న్యంగా ఉంటేనే అన్ని హక్కు లు సాధ్యమవుతయి.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదల కు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చుఅన్నారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డీగే హెూమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయో జనాలపై అవగాహన లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం న్యాయపరమైన రక్ష ణ, చట్టపరమైన అవగాహన మరియు రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు గురించి తెలియచేసారు, న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగు తుందని తెలిపారు, అవ గాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మీపతి గౌడ్, వ్యవసాయ విస్తీర్ణ కూడా అధికారి గోపాల్, పంచాయత్ సెక్రెటరీస్ బిందు,శ్వేతా గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## నూతన పంచాంగాన్ని ఆవిష్కరించిన రావుల



**వనపర్తి,మార్చి26 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ పంచాంగ సిద్ధాంతకర్త ఓరుగంటి మనోహర శర్మ రూపొందించిన విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రావుల శాలువా కప్పి పంచాంగ సిద్ధాంతకర్త మనోహర శర్మను సన్మానించారు రావుల సన్మానం.కాగా పంచాంగకర్త తనయుడు ఓరుగంటి మనోహర్ శర్మ మాజీ ఎంపీని సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఒక ఏడాది కాలానికి సంబంధించిన స్థితిగతులనులెక్కించడం, రాశుల వారీగా భవిష్యత్తులో జరిగే ఫలితాలను క్రోడీకరించి పంచాంగాన్ని పుస్తక రూపంలోకి తీసుకురావడం ఎంతో వ్యవప్రయాసలతో కూడుకొన్నదని అన్నారు. అయినప్పటికీ ఓరుగంటి మనోహర్ శర్మ ప్రతి ఏటా పంచాంగాన్ని రూపొందించి మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నారని కొనియాడారు.అనంతరం అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ముత్తుకృష్ణ గురుస్వామిని రావుల చంద్రశేఖరరెడ్డి సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు గట్టు యాదవ్,అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మీడియాసెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, నాయకులు ఉంగ్లం తిరుమల్, బండారు కృష్ణ, బీచు పల్లి యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి, నందిమల్ల రమేష్, ఎం.డి.గౌస్,డాక్టర్. డ్యానియాల్, ముద్దసర్,తోట శ్రీను పాల్గొన్నారు.

## కల్వకుర్తి డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా బీచని బాలకృష్ణ



**కల్వకుర్తి మార్చ్ 26(జనం సాక్షి ) :** పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుని ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల్లో బీచని బాల కృష్ణ తన ప్రత్యర్థి పాపిశెట్టి శ్రీనివాస్ పై ఐదు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గత పది రోజులుగా మిల్లర్స్ ఎన్నికల కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. పోటీదారులు తమ విజయం కోసం ఓటర్లను కలిసి తాము విజయం సాధిస్తే ఏం చేస్తాం అని చెప్పి ఓట్లు అడిగారు. ఎన్నికల్లో మొత్తం 58 ఓట్లకు గాను 57 ఓట్లు పోలయ్యాయి. బాలకృష్ణకు 31 ఓట్లు రాగ పాపిశెట్టి శ్రీనివాస్ కు 26 ఓట్లు రావడంతో 5 ఓట్ల మెజారిటీతో బాలకృష్ణ గెలపొందినట్లు ఎన్నికల అధికారులుగా వివరించిన విజయభాస్కర్, వెంకట్ రెడ్డి లు ప్రకటించారు. విజయం సాధించిన బాలకృష్ణను జిల్లా రైస్ మిల్లర్లు శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. తన విజయం కోసం కృషి చేసిన వారితోపాటు ప్రతి ఒక్కరికి బాలకృష్ణ కృతజ్ఞతలు చెప్పారు. పెద్దల సహకారంతో మిల్లర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

### సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి



**వీపనగండ్ల, మార్చి 27 (జనం సాక్షి) :** నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని శాంతియుతంగా పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ ని అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని మండల ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు జక్కుల ఆశన్న అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని చెప్పారు కానీ ఇప్పటివరకు పిల్ల నిర్మాణం చేపట్టడం లేదని రామోజీ ఫిలిం సిటీ లో అర్హులైన పేదవారికి ఇల్లు నిర్మించాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారి పైన లాఠీచారు చేయడం అన్యాయమని అన్నారు. గతంలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రామోజీ ఫిలిం సిటీ లో 1000 ట్రాక్టర్ల తో దున్నించి పేదలకు పంచుతానన్న విషయాన్ని గుర్తు చేశారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని నెరవేర్చలేకపోయారని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రామోజీ ఫిలిం సిటీ లో అక్రమంగా పేదల భూమిలో నిర్మించుకున్న స్థలాలను వెంటనే ప్రభుత్వం తీసుకొని అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అక్రమంగా అరెస్టు చేసిన జాన్ వెస్లీ ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి నక్క ఈశ్వర్, బత్తుల రాముడు, రామన్ గౌడ్, వెంకటేష్ గౌడ్, నవీన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**రేవల్లి, మార్చి 26 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన ఏషమోని ఆంజనేయులు తండ్రి కోదండం వయసు 30 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయ కూలీ, ఇతనికి ఐదు సంవత్సరాల క్రితం వివాహమైంది. బుధవారం తెల్లవారుజామున తన నివాసంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య మమత, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. భార్య భర్తల మధ్య పెళ్లైన ఒక సంవత్సరం నుంచి చిన్న చిన్న గొడవలు జరిగేవని, మృతుని తల్లి భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.



## 14.58 లక్షలకు మక్తల్ తై బజార్ వేలం

**మక్తల్, మార్చి 26 (జనంసాక్షి) :** మక్తల్ మున్సిపాలిటీలో బుధవారం తై బజార్ కు బహిరంగ వేలం నిర్వహించారు. 2025-26 సంవత్సరానికి గాను జరిగిన వేలంలో పట్టణానికి చెందిన వెంకటేష్ 14.58 లక్షలకు దక్కించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. పశువుల సంతకు ఎలాంటి దరఖాస్తులు రానందున పశువుల సంత వేలం ఈ నెల 29వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

### ప్రిన్సిపాల్ డాక్టర్ సుకన్య



జడ్చర్ల, మార్చి 26 (జనం సాక్షి): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుకన్య అన్నారు. డాక్టర్ బీ.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కెరీర్ గైడెన్స్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు భవిష్యత్ లో అనుకున్నఆశయాన్ని సాధించడానికి ఏమి చదవాలి, ఎలా చదవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ముఖ్య వక్త కెరీర్ కన్సల్ట్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మానేని రోహిత్ శర్మ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులలో ప్రతిభ ఉన్నతంగా ఉంటుందని దానిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, డిగ్రీ తర్వాత గ్రూప్స్, సివిల్స్, రైల్వే ఉద్యోగాలకు పోటీ పడి విజయం సాధించాలని సూచించారు. అందుకు ఉచితంగా కోచింగ్ ఇస్తామని చెప్పారు. ప్రిన్సిపల్ సుకన్య మాట్లాడుతూ విద్యార్థులు తమలో దాగివున్న సృజనాత్మకు పదును పెట్టి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కెరీర్ కన్సల్ట్ మణికంఠ, కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ రాఘవేంద్ర రెడ్డి, అధ్యాపకులు పుష్పలత, సతీష్ రెడ్డి, నరసింహ, జగన్, అదిల్, శివుడు, కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

### పాల్గొన్న డీపీఆర్వో, సీఐ, తహసిల్దార్



మక్తల్, మార్చి 26 (జనంసాక్షి) : మక్తల్ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు డి పి ఆర్ ఓ రషీద్, సిఐ రామ్ లాల్, తాసిల్దార్ సతీష్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి నవీద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాసం విరమింపజేశారు. అనంతరం రంజాన్ మాస పవిత్రత గురించి ముస్లిం మత పెద్దలు వివరించారు. నాయకులు కట్ట సురేష్ గుప్తా, చంద్రకాంత్ గౌడ్, గణేష్, కొళ్ల వెంకటేష్, బోయ రవికుమార్, మార్కెట్ డైరెక్టర్లు, ముస్లిం సోదరులు, నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి



జడ్చర్ల, మార్చి 26 (జనం సాక్షి): దేశవ్యాప్తంగా క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని జడ్చర్ల యునైటెడ్ క్రిస్టియన్స్ అన్నారు. బుధవారం యునైటెడ్ క్రిస్టియన్స్ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా పట్టణంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు మాట్లాడుతూ ఒకవేళ ప్రవీణ్ పగడాల మరణం అనుమానాస్పద హత్యగా జరిగినట్లయితే వెంటనే ప్రభుత్వం సిబిఐ ద్వారా ఎంక్వయిరీ వేయించి ఆయన మరణంపై క్రైస్తవులకు ఉన్న అనుమానాలను, నిజా నిజాలను ప్రజలకు తెలియజేయాలని, యావత్తు భారతదేశంలో రెండు తెలుగు రాష్ట్రాలలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యునైటెడ్ క్రిస్టియన్స్ నాయకులు ఫిలిమోన్, తిమోతి, నిత్యానందం, జాన్సన్, నతనేలు, ఏలీయా, టైటస్, రత్నం, శశిధర్, ప్రీతమ్, మోజెస్, సాగర్, సునీల్, రూబెన్, సాల్మన్, సందీప్, సుస్మిత్, బన్నీ, సన్నీ, యాకోబు, రాజు, సుశీల్, ప్రమోద్, టోని, పాస్టర్లు విలియం బూత్, స్టీవెన్ రాజ్, డేవిడ్, ఎలిషా, సువార్త రాజ్, బాలస్వామి, రాజ్ పాల్, ప్రసాద్, దేవదాస్ నాయుడు, పెద్దలు, మహిళలు, యౌవనస్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

## గద్వాల సంస్థానం రాతి కట్టడాల భావులను కాపాడాలి



గద్వాల్ రూరల్ మార్చి 26 (జనంసాక్షి) : గద్వాల సంస్థానం రాతి కట్టడాల భావులను కాపాడాలి కొత్త బావి గురించి పురాతనమైన కట్టడాలను వాటి రక్షణ కోసం స్పందించాలి అంటూ బుధవారం ఎర్రవల్లి మండలం బీచుపల్లి ఫంక్షన్ హాల్ నందు మీటింగ్ లో సీనియర్ సిటిజెన్ ఫోరం అధ్యక్షులు మోహన్ రావు,తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర ప్రభాకర్,సివిల్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కమిటీ సభ్యులు మహదేవ్ వీరు కలిసి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు స్పందించి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కొత్త బావి యొక్క సమస్య గద్వాల్ జిల్లా చరిత్ర అని అది ప్రజలకు సంబంధించినది.నేను జిల్లా కలెక్టర్ తో కలిసి మాట్లాడి ఆ కొత్త బావి పునరుద్దరించే భాధ్యత ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా అలాగే గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ పూర్వ విద్యార్థిగా బాధ్యత వహిస్తానని తెలిపారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం దర్శించుకున్న సీఐ



మల్దకల్ మార్చి 26(జనంసాక్షి) : ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని బుధవారం గద్వాల సీఐ టంగుటూరి శ్రీను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రం, చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. అనంతరం విష్ణు ఆలయాన్ని సిఐ సందర్శించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,పూజయ్య తదితరులు ఉన్నారు.

## డీలర్లకు సన్న బియ్యం పంపిణీపై అవగాహన



చారకొండ. మార్చి 26( జనంసాక్షి) : చారకొండ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లకు బుధవారం నాడు డిప్యూటీ తాసిల్దార్ విద్యాదరి ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విద్యాదరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ ఉగాది పర్వదినము నుండి పంపిణి జరుగుతుందని ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పంపిణీ చేయాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## చారకొండ సంత వేలంలో ఆదాయం 3.52లక్షలు



చారకొండ, మార్చి 26 (జనంసాక్షి) మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే మేకల, గొర్రెల సంతకు బుధవారం పంచాయతీ కార్యాలయంలో వేలంపాటను ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వేలంపాటలో చింతపల్లి సత్యం రూ. 3.52లక్షలకు వేలంలో దక్కించుకున్నాడు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి గణేశ్ ఉన్నారు.

## గద్వాల ఆర్టీసీ డిపోకు నూతన డిఎంగా బాధ్యతలు చేపట్టిన సునీత



గద్వాల్ రూరల్ మార్చి 26 (జనంసాక్షి) : గద్వాల ఆర్టీసీ డిపోకు నూతన డిఎంగా బాధ్యతలు స్వీకరించిన సునీత.డి ఎం,గ్యారేజ్ ఎంఎఫ్, డిపో సీఐ,ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ కమిటీ సభ్యులు,రీజనల్ నాయకురాలు,రత్న ప్రభ జోనల్ నాయకుడు రాధాకృష్ణ మహారాజ్,డిపో సీనియర్ నాయకులు భాస్కర్,ప్రెసిడెంట్ సురేష్ వీర,సెక్రటరీ ప్రభాకర్, ట్రెజరర్ సురేష్ ప్రచార కార్యదర్శి దేవన్న,గ్యారేజ్ సెక్రటరీ నాగరాజు,వెంకటయ్య,డిపో క్యారేజ్ నాయకులు గోవిందు,శేఖర్ హనుమంత,కిరణ్ ,రాముడు, ఆం జనేయులు,తిక్కన్న గోవిందు,సీనియర్ నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఏప్రిల్ 1 నుంచి రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం

### రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చురాము



వనపర్తి,మార్చి26 (జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పండుగ రోజు ప్రారంభించే సన్నబియ్యం పంపిణీ ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చురాము బుధవారం విలేకరులకు వెల్లడించారు.ఈ మేరకు అదనపు జిల్లా కలెక్టర్ డీఎస్ఓలు డీలర్ల సమావేశంలో తమకు తెలియజేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డు సభ్యులందరికీ ఒక సభ్యునికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుంది. ప్రజలు తప్పకుండా రేషన్ షాపుల ద్వారా ఏప్రిల్ 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు తీసుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. లావు బియ్యము ఎవరైనా డీలర్ ఇస్తే అవి తీసుకోకూడదని తెలపడం జరిగింది . ప్రజలు దుర్వినియోగం చేయకుండా సన్నబియ్యం తీసుకొని వెళ్లాల్సిందిగా కోరడం జరిగింది. రేషన్ డీలర్లు ఎవరైనా సరే దొడ్డు బియ్యం ఇవ్వడం జరిగితే అధికారులు తగు చర్య తీసుకుంటామని, డీలర్ ను సస్పెండ్ చేస్తామని తెలపడం జరిగింది.

## సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అన్ని కల్పించాలి

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



చారకొండ, మార్చి 26 (జనంసాక్షి) ఏప్రిల్ 5 నుండి జరుగనున్న సిరుసనగండ్ల సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాటు చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాటుపై ఆలయ చైర్మన్ దేరం రామశర్మ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తోపాటు రాష్ట్ర పాల్యూషన్ కమిటీ సభ్యుడు ఠాకూర్ బాలాసింగ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల్లో తాగునీరు, విద్యుత్, వైద్యం, ట్రాఫిక్ తదితర -సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్రహ్మోత్సవాల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ప్రశాంతంగా ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. ఎమ్మెల్యే ఆలయంలో సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ సునిత, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, ఆలయం ఈవో స్వర్గం ఆంజనేయులు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై శంషోద్దీన్, వివిధ శాఖల ఏఈలు జానికిరాంనాయక్, దివ్య, రితీశ్, వైద్యాధికారి మంజుభార్గవి, కల్వకుర్తి ఆర్టీసీ డీఎం సుభాషిణి, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తఫా ముజ్జు బాయ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రామ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్, డిసిసి ప్రధాన కార్యదర్శి మహేందర్, మండల యూత్ అధ్యక్షుడు గణేష్ గౌడ్,మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఆంగోతు నరేష్ నాయక్, ప్రశాంత్ నాయక్, రూప్ సింగ్, కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.